అమరుల త్యాగాలు వెలకట్టలేం

అమరజ్యోతి ర్యాలీకి తరలిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

ఎల్‌బీనగర్, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుగుపుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గన్‌పార్కు నుంచి ట్యాంక్ బండ్ వరకు తలపెట్టిన అమరజ్యోతి ర్యాలీలో పాల్గొనేందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటుగా పది సంవత్సరాల పాలనలో తెలంగాణను కేసీఆర్ న్యాయకత్వంలో నంబర్‌వన్‌గా నిలిపారన్నారు. తెలంగాణ కోసం పోరాడి అసువులు బాసిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, భవాని ప్రవీణ్, చెరుకుప్రశాంత్ గౌడ్, డివిజన్ల అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, జక్కల శ్రీశైలం యాదవ్, చెన్న గోని శ్రీధర్ గౌడ్, రాజిరెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, రమేశ్ ముదిరాజ్, సతీశ్ యాదవ్, శ్రీధర్, భాస్కర్ గంగపుత్ర, తిలక్‌రావు, మల్లేశ్ గౌడ్, దీప్‌లాల్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అమరజ్యోతి ర్యాలీకి ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్తున్న పార్టీశ్రేణులు

బాలాపూర్ చౌరస్తా నుంచి...

బడంగ్‌పేట: మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమర వీరుల స్థూపాల వద్ద నివాళులర్పించారు. మీర్‌పేటలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కలకామేశ్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా నుంచి జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఉన్న అమర వీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహించారు. జై తెలంగాణ నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, మాజీ ఎంపీపీ సిద్ధాల లావణ్య బీరప్ప, ఏనుగల అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

జిల్లెలగూడలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నేడు జాతీయ జెండా ఆవిష్కరణ

ఎల్‌బీనగర్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ పంకజ తెలిపారు. అదే విధంగా ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయంలోను ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య తెలిపారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

నాగమోహన్‌ను సన్మానిస్తున్న జీఎస్ఐ ఉద్యోగులు

మన్సూరాబాద్, జూన్ 1: పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ లలన్ ప్రసాద్‌సింగ్ తెలిపారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌథర్న్ రీజియన్ హైదరాబాద్ కార్యాలయంలో 34 సంవత్సరాల పాటు సేవలను అందించి పదవీ విరమణ చేసిన స్పోర్ట్స్ మేనేజర్ ఆర్. నాగమోహన్‌ను శనివారం బండ్లగూడలోని జీఎస్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు సన్మానించారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ లలన్ ప్రసాద్‌సింగ్, డీడీజీలు అన్నమన్ ఆచార్య, ఎస్ఎన్ మహాపాత్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మధిర సత్యనారాయణలు నాగమోహన్‌కు మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు.

పాఠశాల సీజ్ చేసేందుకు వెళ్తే బెదిరింపులు

బడంగ్‌పేట, జూన్1: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఆగడాలు మితిమీరి పోయాయని తెలంగాణ ప్రైవేట్ టీచర్ ఫోరం అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ ఆరోపించారు. బాలాపూర్ మండల పరిధిలోని అల్మాస్‌గూడలో ఉన్న బ్రిలియంట్ వరల్డ్ స్కూల్‌కు ఎలాంటి అనుమతులు లేవని రంగారెడ్డి జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశామన్నారు. విద్యాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎంఈఓ కృష్ణయ్య సూచనల మేరకు అల్మాస్‌గూడలో ఉన్న బ్రిలియంట్ వరల్డ్ స్కూల్‌ను సీజ్ చేయడానికి పోవడంతో బిల్డింగ్ యజమాని అధికారులను బెదిరించారని తెలిపారు. ఫిర్యాదు చేసిన తనను చంపేస్తామని బెదిరిస్తున్నారన్నారు. నీ అంతు చూస్తామని బెదిరించడంతో వారిపై హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి

కందుకూరు, జూన్ 1 : నకిలీ విత్తనాలను విక్రయిస్తే డీలర్లపై చర్యలు తప్పవని మహేశ్వరం డివిజన్ ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. కందుకూరు పోలీస్ స్టేషన్ సీఐ మగ్బూల్ జానీ, తహసీల్దార్ గోపాల్, మండల వ్యవసాయ అధికారి లావణ్య, టాస్క్ ఫోర్సు అధికారులతో కలిసి మండల కేంద్రంలో గల ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లతో పాటు, గ్రౌండ్ రిజిస్టరు,బిల్ బుక్స్, స్టాకు బోర్డు తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా విక్రయించవద్దని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించిన డీలర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే డీలర్లపై పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మురుగునీటి సమస్యను పరిష్కరించాలి

ఎల్‌బీనగర్, జూన్ 1: కొత్తపేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మురుగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మోహన్‌నగర్ సీటీఓ కాలనీలోని రోడ్ నెంబర్ 3 మలుపు వద్ద అపార్ట్‌మెంట్ వద్ద నిత్యం డ్రైనేజీ నీరు లీకై కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. పలు ప్రాంతాల్లో కూడా డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగి పొర్లుతున్నాయంటూ కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలో చాలా ప్రాంతాల్లో మురుగునీరు మ్యాన్‌హోళ్ల గుండా రోడ్లపై ప్రవహిస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

పరిశీలించిన కార్పొరేటర్ పవన్‌కుమార్

కొత్తపేట గోకుల్ నగర్‌లో మురుగునీరు రోడ్డుపై వ్యాపించి ఇబ్బందిగా మారుతుందని స్థానిక కాలనీవాసులు చేసిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పవన్‌కుమార్ కాలనీని సందర్శించారు. మురుగునీటి సమస్యలను సంబంధిత జలమండలి అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి సమస్య తీవ్రతను తెలియజేశారు. వెంటనే మురుగునీరు రోడ్లపై పారకుండా పనిచేయాలని కార్పొరేటర్‌ప పవన్ కుమార్ సూచించారు.కాలనీవాసులు లావణ్య, విజయ, విజయలక్ష్మి, చందు యాదవ్, నాయకులు సుందర్‌నారాయణ, ఉపేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

వీధి వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

సైదాబాద్, జూన్ 1 : రాష్ట్ర వ్యాప్తంగా వీధి వ్యాపారులపై దాడులను అరికట్టడానికి ప్రభుత్వం స్ట్రీట్ వెండర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ -2014ను అమలు చేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాపోల్ భాస్కర్ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం సైదాబాద్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు తమ జీవనాధారం కోసం వీధుల్లో వ్యాపారం చేసుకొనే వారిపై పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు అమానుషంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రోడ్ల వెంట వ్యాపారాలు చేసుకోనే వారిపై దాడులకు పాల్పడమే కాకుండా వారి విలువైన వస్తువులను ధ్వంసం చేసి కేసులను నమోదుచేసి వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. పోలీసులు, మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారులు వీధివ్యాపారులను తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తున్నారని అన్నారు. స్ట్రీట్ వెండర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ -2014ను ప్రభుత్వం అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వీధి వ్యాపారులు తమ జీవనాన్ని కొనసాగించే విధంగా మున్సిపల్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని, స్ట్రీట్ వెండర్స్ యాక్టును అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీధి వ్యాపారులకు లైసన్స్‌లు, గుర్తింపు కార్డులను ఇవ్వటమే కాకుండా ప్రమాద, ఆరోగ్య బీమా వంటి సంరక్షణ సౌకర్యాలను కల్పించి, తమ హక్కులను కాపాడుకోవటానికి కమిటీలను ఏర్పాటుచేసి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వీధివ్యాపారుల కమిటీ వేయాలని, వారి రక్షణ కోసం మార్కెటింగ్ శాఖ, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు.

మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్

నిరుపేదలకు బియ్యం పంపిణీ

మన్సూరాబాద్, జూన్ 1: మనిషికి మరో మనిషి సహాయం చేసి దానిలో ఆనందాన్ని పొందడంలో ఉన్న సంతృప్తి మరెక్కడా దొరకదని సామాజిక కార్యకర్త దోసపాటి రాము అన్నారు. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీలోని రైస్ ఏటీఎం వద్ద నిరు పేదలకు శనివారం ఆయన బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కరోనా సమయంలో నిరుపేదలను ఆదుకునేందుకు నా లుగు సంవత్సరాల క్రితం రైస్ ఏటీఎంను ప్రారంభించడం జరిగిందన్నారు. వలంటీర్లు రాఘవేంద్ర, సూర్యారెడ్డి, కరణ్ పాల్గొన్నారు.

నూతన నియామకం

ఆర్కేపురం, జూన్ 1 : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా సరూర్‌నగర్ డివిజన్ అంబేద్కర్‌నగర్‌కు చెందిన గంగమ్ కిశోర్ కుమార్ నియమిత్తులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి శనివారం నియామక పత్రాన్ని అందజేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సైదాబాద్, జూన్ 1 : దోభీఘాట్ రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రోడ్డు పుట్‌పాత్‌పై 40-45 ఏండ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉందని స్థానికులు సైదాబాద్ పోలీసులకు సమాచారం అందిచంటంతో వారు వెళ్లి మృతదేహాన్ని స్వాధీన పర్చుకొని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు సైదాబాద్ పోలీసులకు సమాచారం అందిచాలని ఎస్సై శివ శంకర్ తెలిపారు. కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

నేడు సహారాస్టేట్స్‌కాలనీ కమిటీ ఎన్నికలు

ప్రచారం నిర్వహిస్తున్న వెంకటాద్రి ప్యానెల్ సభ్యులు

ప్రచారంలో పాల్గొన్న కరణం శ్రీకాంత్ ప్యానెల్ సభ్యులు

మన్సూరాబాద్, జూన్ 1: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలో ఎన్నికల అంకం చివరి దశకు చేరుకున్నాయి. సహారాస్టేట్స్‌కాలనీ మెయింటెనెన్స్ కమిటీని ఎన్నుకునేందుకు ఆదివారం ఎన్నికలు నిర్వహించనున్నారు. నూతన కమిటీని ఎన్నుకునేందుకు 1002 వేల మంది కాలనీవాసులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వెంకటాద్రి ప్యానెల్ నుంచి సయ్యద్ జానీ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్ రెడ్డి, కరణం శ్రీకాంత్ ప్యానెల్ నుంచి అధ్యక్షుడిగా కరణం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ పోటీ పడుతున్నారు. కమిటీలో మొత్తం 21 స్థానాలకు గాను ఎన్నికలు జరుగుతున్నాయి. వెంకటాద్రి ప్యానెల్ నుంచి అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న సయ్యద్ జానీ, కరణం శ్రీకాంత్ ప్యానెల్ నుంచి పోటీ చేస్తున్న కరణం శ్రీకాంత్ ప్యానెల్ సభ్యులు 20 రోజులుగా కాలనీలో జోరుగా ప్రచారం నిర్వహించారు. హోరాహోరీగా కాలనీలో ర్యాలీలు నిర్వహించి ప్రతి ఓటరును కలుసుకుని తాము గతంలో చేసిన అభివృద్ధిని వివరించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యహ్నం 2 వరకు ఓటింగ్ కొనసాగనుంది. సాయంత్రం ఫలితాలు వెల్లడికానున్నట్లు ఎన్నికల అధికారులకు నరేందర్‌రెడ్డి, గంగదాసు కృష్ణారెడ్డి, సురేందర్ తెలిపారు.

ధీరవనిత లక్ష్మీబాయి

ఆర్కేపురం, జూన్ 1 : మున్నూరుకాపు కులస్తుల ధీరవనిత పుంజాల లక్ష్మీబాయి అని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తంరావు అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం సమావేశం సరూర్‌నగర్ బాపూనగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో లక్ష్మీబాయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.నవీన్ పటేల్, చక్రం నాగరాజు, వేణుగోపాల్, సత్యనారాయణ, విజయేందర్, పులిపాటి త్రివేది తదితరులు ఉన్నారు.

లక్ష్మీబాయి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న పుట్టం పురుషోత్తంరావు

ఘనంగా హనుమాన్ జయంతి

అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న బొల్గం యష్‌పాల్

మలక్‌పేట బీ-బ్లాక్‌లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఎల్‌బీనగర్, జూన్ 1: హనుమాన్ జయంతిని ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కొత్తపేట మారుతీనగర్‌లోని ప్రసన్నాంజనేయ దేవాలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, మల్లేశం, కోటేశ్వర్‌రావుతో పాటు కొత్తపేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. మోహన్‌నగర్‌లో హనుమాన్ యువసేన అధ్యక్షుడు బొల్గం యష్‌పాల్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్, కాట దాసు గౌడ్, కులకర్ణి , భాస్కర్ గౌడ్, రాజేందర్, గౌరవ్, కిరణ్‌కుమార్, వినోద్, సంప్రీతి, వరుణ్ సింగ్, అవినాశ్, తరుణ్, రాజు, వెంకటేశ్, యశ్వంత్, మల్లికార్జున్, అజయ్ సింగ్ పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజక వర్గంలో..

బడంగ్‌పేట: మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ దేవాలయాలలో హనుమాన్ భక్తులు పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. మామిడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్ఆర్, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ దేవాలయాలలో బీజేపీ నాయకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం నియోజక వర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు ప్రత్యేక పూజలు చేశారు.

శారదనగర్‌లో...

హయత్‌నగర్: హనుమాన్ జయంతి సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ శారదనగర్‌లోని పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండే విధంగా దీవించాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందచారి, సీనియర్ నాయకులు గంగని శ్రీను, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మూసారాంబాగ్ డివిజన్‌లో..

మలక్‌పేట: మూసారాంబాగ్ డివిజన్‌లో హనుమాన్ జయంతి వేడుకలను రామ, హనుమాన్ భక్త సమాజం, ఆలయకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసి అర్చనలు చేయించుకున్నారు. భక్తుల సందడితో ఆలయాలు కిట కిటలాడాయి. దిల్‌సుఖ్‌నగర్ మారుతీ మందిర్‌లో ఈఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వాహకుడు గోవర్ధన్ ఆలయంలో ఆకు పూజ, చందన పూజ, షోడశోపచార ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మన్సూరాబాద్ డివిజన్‌లో..

మన్సూరాబాద్: హనుమాన్ జయంతి వేడుకలను వాడవాడలా భక్తి, శ్రద్ధలతో జరుపుకున్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి మల్లికార్జుననగర్ నార్త్ కాలనీలోని శ్రీఆభయ ఆంజనేయస్వామి దేవాలయం, సహారాస్టేట్స్ కాలనీలోని శ్రీనాగలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, ఆదిత్యనగర్‌కాలనీలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం, విజయగార్డెన్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, సరస్వతినగర్ కాలనీలోని శ్రీ ఆభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో స్వామి వారికి ఫల, పంచామృత పదార్థాలతో అభిషేకాలు, ఆకు పూజ, 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణ పటనం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సహారాస్టేట్స్ కాలనీతో పాటు పలు ఆలయాలను మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సందర్శించి పూజలు నిర్వహించారు.

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో..

సైదాబాద్: మలక్‌పేట బీ-బ్లాక్‌లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి సుప్రభాత సేవ, హోమం, అభిషేకం, చందనోత్సవం, వడమాల, తమలపాకులతో సహస్ర నామార్చన, హనుమాన్ చాలీసా పారాయణం వంటి అనేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా జరిగాయి.

ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

మీర్‌పేటలో హనుమాన్ ఆలయంలో పూజలు చేసిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

విజయశ్రీకాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

స్వామివారిని దర్శించుకున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

కందుకూరు, జూన్ 1 : రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సూరజ్‌కుమార్,తహసీల్దారు కార్యాలయంలో గోపాల్, పోలీస్ స్టేషన్‌ల సీఐ మగ్బూల్ జానీలతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం ఉదయం జాతీజెండాలను ఎగరవేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని 35గ్రామ పంచాయితీల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు జెండాలను ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. అనంతరం జరిగే కార్యక్రమాల్లో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొనాలని ఆమె కోరారు.

యథేచ్ఛగా ప్రభుత్వ స్థలం కబ్జా

మలక్‌పేట, జూన్ 1: సైదాబాద్ మండల రెవెన్యూ పరిధిలోని మూసారాంబాగ్ డివిజన్ శాలివాహననగర్‌లో ప్రభుత్వ స్థలాల బోర్డులను తొలగిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నారు. అధికారుల అలసత్వం మూలంగా కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. గతనెల 6న శాలివాహననగర్‌లోని సర్వేనంబర్ 36లోని సుమారు 400 గజాల పైచిలుకు ప్రభుత్వ స్థలాన్ని ఓ కబ్జాదారుడు ఆక్రమించి చుట్టూ ప్రహరీని నిర్మించగా స్థానికులు సైదాబాద్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవటంతో సువిధ పోర్ట్‌లో ఫిర్యాదు చేయగా, ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని పనులను నిలిపివేయించి, సంబంధిత అధికారులకు రిపోర్టు పంపించటంతో ఐదురోజుల తర్వాత కదిలిన రెవెన్యూ యంత్రాంగం అదే నెల 11న ప్రహరీని కూల్చివేశారు. అయితే ఆ స్థలంలో తొలగించిన బోర్డును తిరిగి ఏర్పాటుచేయకపోవటం, అధికారులు తిరిగి అట